1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 43 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 43 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE, NELLORE Sunday 13 February 2026 PAGES : 8 PRICE : 3/-

## విద్యాసంస్థల్లో వసతులకు ప్రతిపాదనలు..

### త్వరలో పనులు పూర్తి మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 12)

రాష్ట్రంలోని పలు విద్యాసంస్థల్లో వసతుల కోసం ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపామని.. త్వరలోనే పనులు పూర్తిచేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానమిచ్చారు. పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు, పలు కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అక్కడి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు. దీనికి మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ప్రతిపాదన లేదని.. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తిరుపతిలో భక్తుల రాక పెరిగినందున తాగునీరు మరింత అవసరమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరు అందించే విషయాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. దీనికి మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్లు నీటిసరఫరాను పెంచుతామని చెప్పారు. బొబ్బిలి నియోజకవర్గంలో లోచర్ల శివదావలస ఎత్తిపోతల పథకంపై ఎమ్మెల్యే బేబినాయన ప్రశ్నించగా.. వైకాపా హయాంలో టెండర్లు రద్దు చేసి పనులు నిలిపివేశారని మంత్రి రామానాయుడు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగుల బదిలీపై పోలవరం ఎమ్మెల్యే బాలరాజు ప్రశ్నించారు. దీనికి మంత్రి సంధ్యారాణి సమాధానం చెప్పారు. వైకాపా ప్రభుత్వ హయాంలో కోర్టు కేసుల పరిష్కారానికి చొరవ తీసుకోనందువల్ల సమస్యలు వచ్చాయన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## వైకాపా పాలనలో విశాఖకు ఒక్క కంపెనీ అయినా తెచ్చారా? మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 12)

రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదని వైకాపా కుట్రలు చేసిందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసన మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. కంపెనీల పేరిట రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పనంగా భూములను కట్టబెట్టారంటూ వైకాపా సభ్యులు చేసిన ఆరోపణలను లోకేశ్ తిప్పికొట్టారు. క్రెడిబులిటీ ఉన్న ఐదు సంస్థలకే 99 పైసల చొప్పున భూములు కేటాయించామని.. ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే సహించబోమని లోకేశ్ చెప్పారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే 18 నెలల్లో -మిగతా 2లో

## ఏపీకి పీఎంజీఎస్‌వై నిధులు పెంచండి



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 12)

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేతృత్వంలో గ్రామీణ రహదారుల అనుసంధానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నందున పీఎంజీఎస్‌వై కింద కేంద్ర ప్రభుత్వం ఎక్కువ నిధులు కేటాయించాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. బుధవారం లోక్‌సభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన జనసేన తరఫున ప్రసంగించారు. పీఎంజీఎస్‌వై కింద రాష్ట్రానికి 3,200 రోడ్లు, 77 వంతెనలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తుచేశారు. ఈ బడ్జెట్‌లో ఆ పథకానికి కేటాయించిన రూ.19వేల కోట్లలో ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ నిధులు ఇవ్వాలని కోరారు. ఐరోపా యూనియన్‌తో భారత ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో ఆహారం, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పెరుగుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కాకినాడ లాంటి సాగర తీర నగరాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో కాకినాడలో షిప్ బిల్డింగ్‌కు కేంద్రం చేయూతనివ్వాలని కోరారు.

## విద్యుత్తు ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి

మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ




ఎమ్మెల్యే కూన రవికుమార్, ఉద్యోగులతో కలిసి ఏపీ విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 12)

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. -మిగతా 2లో

## జగన్ 'ఫిష్ ఆంధ్ర'.. అవినాష్ 'నాటుకోడి'.. తెదేపా నేత బీటెక్ రవి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 12)

ప్రతిపక్ష నేత హోదా లేదని మాజీ సీఎం జగన్ చెప్పడం ప్రజలను అవమాన పరచడమేనని పులివెందుల తెదేపా ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన బాధ్యత ఆయనపై ఉందని చెప్పారు. పులివెందులలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీటెక్ రవి మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్‌తో పాటు ఎంపీ అవినాష్‌రెడ్డిపై విమర్శలు చేశారు. -మిగతా 2లో

## మండలిలో మాటల యుద్ధం..

### బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం
- ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం
- పింఛన్ల తొలగింపు ఆరోపణలపై వివరణ ఇచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 12)

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న -మిగతా 2లో

## 3వ తరగతి నుంచే విద్యార్థులకు ఏఐ యాక్సెస్: ధర్మేంద్ర ప్రధాన్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఫిబ్రవరి 12)

ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో లానే విద్యారంగంలోను కృత్రిమ మేధ (ఏఐ) విస్తరిస్తుంది. ఈ కొత్త ఏఐ విధానాన్ని భారత్‌లోని విద్యార్థులందరికీ చేరువ చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. దేశంలో 30 కోట్ల మంది విద్యార్థులు ఉన్నారని, 3వ తరగతి నుంచి అధునాతన పరిశోధనలు నిర్వహించే విద్యార్థుల వరకు ఈ కృత్రిమ మేధ అందుబాటులో ఉంటుందన్నారు. గురువారం దిల్లీలో జరిగిన ఏఐ కాంక్లేవ్-2026 సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐ రంగంలో భారత్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక్కడ మేధో సామర్థ్యానికి లోటు లేదని, కృత్రిమ మేధకు సంబంధించి పలు పరిశోధనలు జరుగుతున్నాయని వెల్లడించారు. భారత్‌లో గణనీయమైన యువశక్తి ఉందన్నారు. ఏఐకి సంబంధించిన పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను సృష్టించడంలో సాంకేతిక సంస్థలు పూర్తిగా నిమగ్నమయ్యాయన్నారు. ప్రస్తుతం ఏఐ యాంత్రిక మేధస్సుతో పాటు మనుషుల భావోద్వేగాలను కూడా అర్థం చేసుకుంటున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా గొప్ప విజయమని అభివర్ణించారు. ఈ సమావేశానికి ముందు దిల్లీలో ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన ఎడ్‌టెక్ ఏఐ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 10 వినూత్న భారతీయ ఎడ్‌టెక్ స్టార్టప్‌ల వ్యవస్థాపకులతో ఆయన సమావేశమయ్యారు.

## తిరుమల లడ్డూ అంశంపై బాలినేని శ్రీనివాసరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

దీనిపై పదేపదే మాట్లాడితే హిందువుల మనోభావాలు దెబ్బతింటాయన్న బాలినేని

ఇంతటితో ఈ అంశాన్ని వదిలేయాలని సూచన

ఎవరైనా తప్పు చేసి ఉంటే సీబీఐ చూసుకుంటుందని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 12)

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి అంశం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఏపీలో ఈ అశంపై అధికార పక్షం, వైసీపీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ అంశంపై తాజాగా జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంగా చెప్పారని బాలినేని అన్నారు. ఆ అంశంపై పదేపదే మాట్లాడటం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని చెప్పారు. -మిగతా 2లో

## మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం

వైసీపీ నేతలపై అచ్చెన్నాయుడు ఫైర్

పరిశ్రమల ఏర్పాటుపై ద్వంద్వ వైఖరి అంటూ విమర్శలు

భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 12)



వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ శాసనమండలిని శాసించాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం మండలిలో రాష్ట్ర అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయిన వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తుంటే బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పరిశ్రమలకు -మిగతా 2లో

## కల్తీ లడ్డుపై వెంకటేశ్వర స్వామి శిక్షిస్తాడు
### మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

తిరుమల కల్తీ లడ్డుపై భక్తుల మనోభావాలను దెబ్బతీనేలా ప్రచారం చేస్తున్నారని, కల్తీ చేసిన వారిని వెంకటేశ్వరస్వామి తప్పకుండా శిక్షిస్తారని రాష్ట్ర మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. గురువారం బాలినేని ఒంగోలు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలినేని మాట్లాడుతూ తిరుమల కల్తీ లడ్డుపై అప్పటి టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి కల్తీ జరిగిందని ఒప్పుకున్నారని, అయితే కల్తీ విషయంలో తన ప్రమేయం కూడా లేదని చెప్పారని పేర్కొన్నారు. కల్తీ విషయమై వెంకటేశ్వర స్వామి, సిబిఐ తెలుస్తారని పేర్కొన్నారు. అందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50
### రబీ సీజనుకు సరిపడా యూరియా
### జిల్లాలో రైతులకు అందుబాటులో ఉంది
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 12)

రబీ సీజను కు సరిపడా యూరియా జిల్లాలో రైతులకు అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి నేటి నుండి రాబోయే 21 రోజులకు జిల్లా రైతులకు సరిపడా 8017 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1400 ఎంటిఎస్, రైతు సేవ కేంద్రాలలో 1182 ఎంటిఎస్, జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీలలో 169 ఎంటిఎస్, ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2053 ఎంటిఎస్, మార్క్ ఫెడ్ గోదాములలో 2950 ఎంటిఎస్, టోకు వ్యాపారుల దగ్గర 261 ఎంటిఎస్, కంపెనీ గోదాములలో 2 ఎంటిఎస్ ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 45 కిలోల యూరియా బస్తాకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266.50 మాత్రమేనని, ఎవ్వరైనా ఎక్కువ ధరకు మించి విక్రయించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మృతుడి కుటుంబానికి
## కెనరా బ్యాంక్ భీమా నగదు అందజేత



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 12)

మర్రిపూడి మండలంలోని కాకర్ల గ్రామపంచాయతీ శివరాయుని పేటలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొమ్ము రాజారావు కుటుంబానికి కాకర్ల కెనరా బ్యాంక్ భీమా మొత్తాన్ని అందజేసింది. గురువారం బ్యాంక్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బుద్ధుడు రాజారావుకు సంబంధించిన బ్యాంకు ఖాతాలకు సంబంధించి పీఎం జెజెబివై ఇన్సూరెన్స్ పథకంలో రెండు లక్షల రూపాయల చెక్కును మృతుడి భార్య కొమ్ము సంతోషమ్మకు బ్యాంక్ మేనేజర్ యు అశోక్ అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ వివరణ ఇస్తూ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం శివరాయునిపేట కౌన్సిలర్లు సిహెచ్ సురేష్ కుమార్, టీవీ కృష్ణారావు, బి వినయ్ కుమార్‌లు బ్యాంకు పథకాలు, సామాజిక భద్రత పథకాల పై అవగాహన కల్పిస్తూ కృత్రి ఖాతా ద్వారా పీఎంజెజెబివై భీమా చేయించారన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి 50 సంవత్సరాల్లో వారికి రూ.436 నామ మాత్రపు చెల్లింపుతో బ్యాంకు ఖాతాదారులకు రెండు లక్షల వరకు భీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టి ఆర్థిక అక్షరాస్య ప్రాజెక్టు డైరెక్టర్ వి ఆంజనేయులు, ప్రాజెక్టు మేనేజర్ వి అశోక్ కుమార్, రాష్ట్ర జిల్లా కోఆర్డినేటర్లు కె అశోక్, శ్రీనివాసరావు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జేసీని కలిసిన బూచేపల్లి
## వెంకాయమ్మ, శివప్రసాద్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని గురువారం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**మొదటి పేజీ తరువాయి**

## వైకాపా పాలనలో విశాఖకు ఒక్క కంపెనీ అయినా తెచ్చారా?: మంత్రి లోకేశ్

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయన్నారు. ఆర్సెలార్ మిత్తల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు రానుందని.. దీనికి భూములు కేటాయించామని మంత్రి లోకేశ్ అన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు ఇవ్వడం తప్పా? అని నిలదీశారు. వైకాపా పాలనలో విశాఖకు కనీసం ఒక్క కంపెనీ అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు.

## జగన్ 'ఫిష్ ఆంధ్ర'.. అవినాష్ 'నాటుకోడి'..: తెదేపా నేత బీటెక్ రవి

"పులివెందుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరగా పరిష్కారం కావాలంటే అసెంబ్లీలో మాట్లాడటం చాలా అవసరం. ఇక్కడి సమస్యలను గాలికి వదిలి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లేదని చంద్రబాబు ప్రభుత్వంపై వైకాపా నేతలు బురదచల్లే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం ధరలు బాగా పెరిగాయి. టన్ను అరటికాయలకు రూ.26వేల ధర ఉంది. ఎంపీ అవినాష్‌రెడ్డిని మూడుసార్లు గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ప్రజలకు ఉపయోగపడే అంశాలపై మాట్లాడటం లేదు. నాటుకోడి ధరల అంశాన్ని అక్కడ ప్రస్తావించడంపై ప్రజలు నవ్వుకుంటున్నారు. పులివెందుల ప్రాంత అభివృద్ధికి పరిశ్రమలు, ప్రాజెక్టులు తీసుకురావడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారు. గతంలో జగన్ ఫిష్ ఆంధ్ర అంటే.. ఇప్పుడు అవినాష్ నాటుకోడి అంటున్నారు. అభివృద్ధి అంటే ఇదేనా?" అని బీటెక్ రవి నిలదీశారు.

## తిరుమల లడ్డూ అంశంపై బాలినేని శ్రీనివాసరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

ఇంతటితో ఈ అంశాన్ని వదిలేయడం మంచిదని... ఎవరైనా తప్పు చేసి ఉంటే వారి సంగతి వేంకటేశ్వరస్వామి, సీబీఐ వాళ్లు చూసుకుంటారని అన్నారు. ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బాధ్యతలను ఎవరికి అప్పగించాలనేది తమ అధినేత పవన్ కల్యాణ్ చూసుకుంటారని చెప్పారు.

## మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం

భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ గణాంకాలతో సహా సమాధానం ఇస్తుంటే, వినే ఓపిక లేక వైసీపీ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.మన దేశానికి వస్తున్న ప్రతి వంద రూపాయల పెట్టుబడిలో 26 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, ఇదే తమ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అచ్చెన్నాయుడు తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలన్నా పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు.

## మండలిలో మాటల యుద్ధం..
### బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. "మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు. అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "నేను ఛాలెంజ్ చేస్తున్నా. రండి చెక్ చేద్దాం" అంటూ బొత్సను చర్చకు ఆహ్వానించారు.ఈ చర్చలో పింఛన్ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో ఒక్క పింఛనూ తొలగించలేదని స్పష్టం చేశారు. 4.7 లక్షల మరణాల కారణంగా 2.7 లక్షల పింఛన్లు ఆగిపోయాయని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63.2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. మొత్తం మీద, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇరుపక్షాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో మండలిలో రాజకీయ వేడి కొనసాగుతోంది.


## విద్యుత్తు ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి

ఏపీ విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్‌ను బుధవారం మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రజల్లో సంతృప్త స్థాయి పెంచేలా ఉద్యోగులు విధులు నిర్వహించాలి. ఉద్యోగులపై ఉన్న ఒత్తిడిని తగ్గించేందుకు ముఖ్యమంత్రి అనుమతితో త్వరలో పోస్టులు భర్తీ చేస్తాం. మెడికల్ ఇన్సూరెన్స్ పరిమితికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తాం. విద్యుత్తు ఉద్యోగుల డిమాండ్లలో 90 శాతానికిపైగా పరిష్కరించాం. గత వైకాపా ప్రభుత్వం ధ్వంసం చేసిన విద్యుత్తు వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తొలిసారిగా ట్రూడౌన్ చేసి.. విద్యుత్తు ఛార్జీలు తగ్గించాం. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరుల ద్వారా పూర్తి స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. దీనివల్ల బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విద్యుత్తు కొనుగోళ్లు తగ్గాయి" అని పేర్కొన్నారు. సీఎం ప్రవేశపెట్టిన విద్యుత్తు సంస్కరణలను దేశంలోని అనేక రాష్ట్రాలు ఇప్పుడు అమలు చేస్తున్నాయని ప్రభుత్వరంగ సంస్థల కమిటి ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. తెదేపాతో బీసీ వర్గాలకు విడదీయరాని అనుబంధం ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు పేర్కొన్నారు.



## రొంపేరు వరద కాలువ పునరుద్ధరణకు శ్రీకారం
### రైట్ ఆర్మ్ డ్రెయిన్ డ్రెడ్జింగ్‌కు రూ.26.50 కోట్లు
### 75 వేల ఎకరాలకు తొలగనున్న వరద ముప్పు
### ఎమ్మెల్యే ఏలూరి కృషితో ప్రభుత్వ ఆమోదం

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఫిబ్రవరి 12)



కృష్ణా డెల్టా పరిధిలోని రొంపేరు వరద కాలువ పునరుద్ధరణ కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలించింది. బాపట్ల జిల్లాలో రొంపేరు వరద కాలువ పునరుద్ధరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రొంపేరు రైట్ ఆర్మ్ డ్రెయిన్‌ను కిలోమీటరు 30.450 నుంచి 37.600 వరకు సుమారు 6.500 కిలోమీటర్ల మేర డ్రెడ్జింగ్ చేయడానికి రూ.26.50 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. జలవనరుల శాఖ (ప్రాజెక్ట్స్)జారీ చేసిన జీఓ ఆర్‌టీ నెం.59 ద్వారా ఈ ఆమోదం లభించింది. ప్రభుత్వ అనుమతితో పర్చూరు,బాపట్ల, చీరాల మూడు నియోజకవర్గాల పరిధిలో 75 వేల ఎకరాలకు ముంపు సమస్య తీరనుంది.దీర్ఘకాలంగా సిల్ట్ పేరుకుపోవడంతో డ్రెయిన్‌లో నీటి ప్రవాహం మందగించి వరద ముప్పు పెరిగింది. ఫలితంగా పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రతిపాదిత డ్రెడ్జింగ్ పనులు పూర్తయితే నీటి ప్రవాహ సామర్థ్యం గణనీయంగా పెరిగి వరద ఉధృతి తగ్గనుంది. సుమారు 75 వేల ఎకరాలకు ముంపు ముప్పు తగ్గి, చిన్నగంజాం, పర్చూరు, మార్టూరు,యద్దనపూడి, ఇంకొల్లు ,కారంచేడు, చీరాల, వేటపాలెం, బాపట్ల మండలాల పరిధిలో పంట పొలాలకు రక్షణ కవచంగా నిలవనుంది. మొత్తం 7.500 కిలోమీటర్ల మేర ఆధునికీకరణ పనులు చేపట్టే దిశగా చర్యలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు.ఈ నిధుల మంజూరులో పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి కీలకమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. రొంపేరు డ్రెయిన్ సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారులతో సమావేశమై రైతుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. కృష్ణా డెల్టా పరిధిలో కాల్వలు, డ్రెయిన్‌ల పునరుద్ధరణ అత్యవసరమని వివరిస్తూ సమగ్ర ప్రతిపాదనలు అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా డెల్టా ప్రాంత పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు వెల్లడించారు. సాగునీటి వసతుల బలోపేతంతో వ్యవసాయ రంగానికి బలమైన పునాది వేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. డెల్టా ప్రాంతంలో కాల్వల పునరుద్ధరణ, డ్రెయిన్‌ల శుద్ధీకరణ పనులు దశలవారీగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. రొంపేరు డ్రెడ్జింగ్ ఆ దిశగా కీలక అడుగుగా నిలుస్తోంది.నిధుల మంజూరుతో పర్చూరు, చీరాల పరిసర ప్రాంత రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. సాగునీటి సమస్యలు తగ్గి పంటల దిగుబడి పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భైరవకోనలో భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు మార్గదర్శకాలు

(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఫిబ్రవరి 12)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భైరవకోనలోని శ్రీ భైరవేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వారి సౌకర్యార్థం ఆలయ యంత్రాంగం కీలక నిర్ణయాలు తీసుకుంది. కనిగిరి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేసిన సూచనలను అనుసరించి, సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్వామి వారి దర్శనం త్వరితగతిన జరిగేలా నూతన నిబంధనలు అమలు చేస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు, కార్యనిర్వహణాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కేవలం సామాన్య భక్తులకు మాత్రమే దర్శనం కల్పించబడుతుంది. ఈ సమయంలో ఎటువంటి విఐపి దర్శనాలకు అనుమతి ఉండదు. ప్రముఖులు, స్థానిక గ్రామాల భక్తులు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు లేదా సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే స్వామి వారిని దర్శించుకోవాలని కోరారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే సాధారణ భక్తులు గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా సామాన్య భక్తులకు ఎక్కువ సమయం కేటాయించేందుకు వీలుగా కుంకుమార్చనలు, అభిషేకాలు, అంతరాలయ దర్శన వంటి ఆర్జిత సేవలను కేవలం వేకువ జామున, రాత్రి వేళల్లో మాత్రమే నిర్వహించాలని నిర్ణయించారు. భక్తులందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని, సామాన్య భక్తుల ప్రయోజనాలే పరమావధిగా చేసిన ఈ మార్పులకు భక్తులందరూ సహకరించాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. క్రమశిక్షణతో కూడిన ఈ సమయ పాలనను పాటించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ ఆలయ ట్రస్ట్ బోర్డు, కార్యనిర్వహణాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలు సభలో ప్రస్తావించండి
### యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు శాసనసభ దృష్టికి తీసుకెళ్లాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనర్దన్‌రావు కి యుటిఎఫ్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఉద్యోగుల ఆర్థికపరమైన సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయని, బకాయిలు ఇప్పటికీ 25 వేల కోట్లకు పైగా పేరుకపోయాయని, 2023 జూలై ఒకటి నుంచి అమలు జరగాల్సిన పి.ఆర్.సి ఇంతవరకు చైర్మన్ ను నియమించలేదని, నాలుగు డి.ఏ లు పెండింగ్లో ఉన్నాయని, జడ్పి.పి.ఎఫ్,ఏ.పీ. జి. యల్. ఐ, గ్రాడ్యుటీ బకాయిలు, చివరకు మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించలేకపోతున్నారని శాసన సభ్యుల గారికి వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హై మాట్లాడుతూ మేమో నెంబర్ 57 ను ఇంప్లిమెంట్ చేయాలని 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ పునరుద్ధరించాలని సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ అందరికీ పునరుద్వించాలని, తక్షణమే కారుణ్య నియమాకాలు చేపట్టాలని అన్నారు ఈ ఆర్థికపరమైన ఉద్యోగ సమస్యలను బడ్జెట్ సమావేశాల్లో శాసనసభ దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగుల పక్షాన తమ గళాన్ని వినిపించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు వై వెంకట్రావ్, కోశాధికారి చిన్న స్వామి జిల్లా కార్యదర్శి లు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఎం బాలరాజు, ప్రకాశం బాలో త్సవ వర్కింగ్ ప్రెసిడెంట్ డి వీరాంజనేయులు ఒంగోలు ప్రాంతీయ మండలాల బాధ్యులు తాత వెంకటేశ్వర్లు, ఆలూరి మాలకొండయ్య, బొజ్జ ఆంజనేయులు, దేవరపల్లి జోష్ణ, దార్ల శ్రీను సుంకర బ్రహ్మయ్య ప్లీజ్ జయరాజు, సుబ్బనాచారి, ఆర్ నారాయణ, కాట్రగడ్డ నరసింహారావు, గుమ్మళ్ల హరిబాబు, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించడానికి స్పీడ్ బ్రేకర్‌లు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 12)



మండల కేంద్రమైన ఉలవపాడు నార్త్ బైపాస్ ఎన్ హెచ్ -16 దగ్గర బుధవారం రోజున రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రోడ్ స్పీడ్ బ్రేకర్లను చూడడానికి స్థానిక ఎస్ఐ జి సుబ్బారావు ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్లకు ఎమర్షన్ పెయింట్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు తోటి సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

13.02.26 శుక్రవారం




## శభాష్ మారుతి..!

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

ఫిబ్రవరి 2 నుంచి 7 వరకు మహర్షి దయానంద విశ్వవిద్యాలయం (రోతక్) న్యూఢిల్లీలో జాతీయస్థాయి అథలిటిక్స్ ఛాంపియన్షిప్ స్పెషల్ భారత్ ఒలంపిక్స్‌లో సీనియర్ విభాగం షాట్ పుట్ నందు వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వెలిది మారుతి ప్రసన్నకుమార్ బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా గురువారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మారుతిని ఆమె అభినందించి, భవిష్యత్తులో మరిన్ని పతకాలు పొందాలని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్‌ను కలిసిన వారిలో విద్యార్థి తండ్రి వెంకటేశ్వర్లు, శిక్షకుడు కోనూరి హనుమంతరావు కూడా ఉన్నారు.

4

## మార్కాపురానికి రికార్డులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

ప్రకాశం జిల్లా నుంచి ప్రత్యేకంగా మార్కాపురం జిల్లా ఏర్పడిన నేపథ్యంలో మార్కాపురం జిల్లాకు సంబంధించిన రికార్డులను గురువారం ప్రకాశం భవనం నుంచి అధికారులు మార్కాపురానికి పంపించారు. మొత్తం 4,200 రికార్డులను ఒంగోలు నుంచి పంపగా మార్కాపురం జిల్లా అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు డిఆర్ఓ బి చిన ఓబులేసు పర్యవేక్షణలో అధికారులు గత రెండు వారాలుగా ఈ రికార్డుల విభజన ప్రక్రియను చేపట్టారు.



## తీరంలో... యోగాసనం
### పాకల బీచ్‌లో నిర్వహణ

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 12)

పాకల బీచ్‌లో సందడి మొదలైంది. ఈనెల 14, 15వ తేదీలలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ లో భాగంగా గురువారం ఇక్కడ యోగాసనాల కార్యక్రమం జరిగింది. స్టెప్, ఆయుష్ విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ యోగాసనాల కార్యక్రమంలో రాష్ట్ర మ్యారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ,

4

## సచివాలయ సిబ్బంది తప్పని సరిగా
# బయోమెట్రిక్ అటెండన్స్ వేయాలి

- ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో శుభ్రంగా ఉండాలి
- పౌర సేవల విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలి
- ప్రజా సానుకూలత వంద శాతం సాధించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 12)

సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చెరుకుపల్లి మండలం అరుంబాక గ్రామంలో ఉన్న సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ముందుగా సచివాలయ సిబ్బంది అందరూ బయోమెట్రిక్ అటెండ్స్ వేశారా లేదని పరిశీలించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ విఆర్ఓ సుబ్బారావు వేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పంచాయతీ పరిధిలో రేషన్ షాపులు ఎన్ని ఉన్నాయి, రేషన్ పంపిణీలో 77% ఉంది ఏ కారణం చేత రేషన్ పంపిణీ వంద శాతం పూర్తి చేయలేకపోవడానికి కారణమేమని వి ఆర్ ఓ ను ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందికి ప్రజా సానుకూలతపై పూర్తిగా అవగాహన లేదని ఆర్డీఓను తహాశీల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించారు. స్కూల్ ఎడ్యుకేషన్ సంబంధించి ప్రజా సానుకూలతలో ఎన్ని ప్రశ్నలుంటాయిని, గత వారంలో సచివాలయ ద్వారా ఏమేమి సేవలో ఎన్ని చేశారని వివరాలను డిజిటల్ అసిస్టెంట్‌ను ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ నిర్వహిస్తున్న విధులు గురించి సచివాలయ పరిధిలో ఏఏ శాఖ ద్వారా ఎన్ని పనులు జరుగుతున్నాయి ఎన్ని పనులు పూర్తయ్యాయి వంటి వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ మండల పరిధిలోని వివిధ శాఖల ఏఈలు వారి ఫోన్ నెంబర్లు అన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఏఈని కలెక్టర్ ఫోన్ ద్వారా ఈ సచివాలయం పరిధిలో జరుగుతున్న పనులు వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు పూర్తిగా తెలుసునా లేదని ఏఈని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిధిలో జరుగుతున్న రీ సర్వేకు సంబంధించి ఈ నెలలో ఎంత చేశారని, రెవిన్యూ సేవలలో బాగంగా మ్యుటేషన్‌కు సంబంధించి లబ్ధిదారులతో కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ మీ భూమికి సంబంధించి మ్యుటేషన్ ను మీరు ఎలా తెలుసుకున్నారు. ఎవరు ద్వారా అప్లై చేశారు. చలానా ఎంత చెల్లించారు. మీకు సచివాలయంలో ఏమైనా ఇబ్బందులు కలిగాయి వంటి వివరాలను కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు జారీ చేసే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవల విధానం, ప్రజలకు అందిస్తున్న పౌర సేవల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలో సచివాలయ సిబ్బంది సమర్థవంతంగా సేవల విషయంలో ఎటువంటి ఆలస్యం (తరువాయి 4లో...)

## దోర్నాల నుండి శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం లేకుండా
# సమగ్ర చర్యలు

### జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 12)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం దేవస్థానానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో దోర్నాల నుండి శ్రీశైలం వరకు ఉన్న ఘాట్ రోడ్డులో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు.

4

## సోపిరాల, కొత్తపాలెం దేవాలయాలను సందర్శించిన జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్

- సంబంధిత శాఖ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ
- అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ శివరాత్రి ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి
- ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట భద్రతా చర్యలు
- భక్తులు రైల్వే ట్రాక్ దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలి
- ఆలయాల పరిసర ప్రాంతాలలో డ్రోన్లు సీసీ కెమెరాలతో నిఘా

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 12)

ఫిబ్రవరి 15వ తేదీన చిన్నగంజాం మండలంలో నిర్వహించనున్న మహాశివరాత్రి తిరునాళ్లను పురస్కరించుకొని సోపిరాలలోని రామకోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామ పంచాయతీలోని బాల కోటేశ్వర స్వామి దేవాలయాలను గురువారం జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ సందర్శించారు. రెండు ఆలయ కమిటీల సభ్యులు జిల్లా ఎస్పీ ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల పరిసర ప్రాంతాలను, క్యూలైన్ల ఏర్పాటును, సాంస్కృతిక కళా ప్రదర్శనలు జరిగే ప్రదేశాలను మరియు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసే స్థలాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అనంతరం రెండు ఆలయ కమిటీల ప్రతినిధులతో, సంబంధిత శాఖల అధికారులతో స్థానిక శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించి, మహాశివరాత్రి తిరునాళ్లు విజయవంతంగా జరిగేలా అధికారులకు తగిన సూచనలు చేశారు. పటిష్ట భద్రతా ఏర్పాట్లు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన ఈ దేవాలయాలకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, దేవాదాయ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్, ఆలయ కమిటీలతో సమన్వయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గత ఏడాది మహాశివరాత్రి రోజున సుమారు 30 వేల మందికి పైగా భక్తులు వచ్చినట్లు అంచనాలు ఉన్నాయని, ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున తగిన ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్యూ లైన్లు, బ్యారికేడ్లు, పార్కింగ్ ప్రదేశాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పాటు సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఉంచుతామని వెల్లడించారు. ఆలయ ప్రాంగణంలో వృద్ధులకు, చిన్న పిల్లలకు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. (తరువాయి 4లో...)





# సచివాలయ సిబ్బంది తప్పని సరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలి





జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.ప్రజల సమస్యలను సమయానుకూలంగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రజా సానుకూలత లో వందశాతం సాధించాలని, సచివాలయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఆన్‌లైన్ సేవల అందజేత, దరఖాస్తుల నమోదు, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలను పరిశీలించారు. గ్రామ సర్వేయర్ నిర్వహిస్తున్న భూ సర్వే పనులు, భూ రికార్డుల నవీకరణలను కలెక్టర్ పరిశీలించారు. పంచాయతీ సెక్రటరీ గ్రామ పంచాయతీ పరిపాలన, శానిటేషన్ మరియు తాగునీటి అంశాలపై చేపడుతున్న చర్యలను సమీక్షించారు. సచివాలయ సిబ్బంది అందరికీ ప్రజా సానుకూలత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారిణి రాజ్యలక్ష్మి, రామలక్ష్మి, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, మండల స్పెషల్ ఆఫీసర్ మాధవి, పంచాయతీ సెక్రటరీ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ జవాబు పత్రాల రవాణా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, దేవాదాయ శాఖలోని ఈ.వో ( గ్రేడ్ - 3) పోస్టుల భర్తీ కోసం ఈనెల 9,10, 11 తేదీలలో జిల్లాలో నిర్వహించిన పరీక్షల జవాబు పత్రాలను అధికారులు గురువారం విజయవాడకు తరలించారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో పోలీసు బందోబస్తు నడుమ ప్రకాశం భవనం నుంచి ఈ బస్సు బయలుదేరింది. డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొని ఈ జవాబుపత్రాల రవాణా ప్రక్రియను పరిశీలించారు.

## అమరలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించిన ఎమ్మార్వో టి శ్రీనివాసులు, ఎస్ఐ సుబ్బారావు







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 12)**

మండల పరిధిలోని మన్నేటికోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మండల రెవెన్యూ తహసిల్దార్ టి శ్రీనివాసులు, స్థానిక ఎస్ఐ జి సుబ్బారావు గురువారం సందర్శించారు. రాబోవు మహాశివరాత్రి పండుగను దృష్టిలో ఉంచుకొని అక్కడ ఏర్పాట్లు పరిశీలించారు. వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందికరంగా ఉండకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆలయంలో ఉన్న అన్ని గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. వచ్చే భక్తులకు ట్రాఫిక్ వల్ల ఇబ్బంది పడకుండా చూసుకోవాలని డిపార్ట్మెంట్ వారికి సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ టి శ్రీనివాసులు, ఎస్ఐ జి సుబ్బారావు, ఆలయ ఈవో, ట్రాన్స్‌కో ఏవో, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపాటి శ్రీనివాసరావుని సన్మానించిన విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ నూతన కార్యవర్గం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)**

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న రాయపాటి శ్రీనివాసరావుని గురువారం ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ నూతన కార్యవర్గం వేద ఆశీర్వాదాలు అందించి, దుశ్శాలువాతో సత్కరించారు. కేసుల విచారణలో కీలక పాత్ర పోషిస్తూ, పోలీసు సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ, పోలీస్ వ్యవస్థకి మార్గదర్శంగా నిలిచిన ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలనందించాలని కోరుకుంటున్నామని పరిషత్ అధ్యక్షులు పోతులూరి శివ బ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి కడియంపాటి గౌరీ శంకర్ తెలిపారు. పరిషత్ గౌరవ సలహాదారులు బ్రహ్మశ్రీ ఫణిదపు బ్రహ్మయ్యాచార్యులు, పాలెపు వెంకటేశ్వరశర్మ, కందేపు సుబ్రహ్మణ్యాచార్యులు, నూతలపాటి శివప్రసాదరావు, కొత్తపల్లి సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ఆకస్మిక తనిఖీ



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 12)**

మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ సచివాలయంను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగ సుబ్బరాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేలో సచివాలయ సిబ్బంది పాల్గొని 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షర ఆంధ్ర పై సమీక్షించారు. సమయపాలన పాటించాల్సిందిగా సిబ్బందికి సూచించారు.

## సోపిరాల, కొత్తపాలెం దేవాలయాలను సందర్శించిన జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్





**రైల్వే ట్రాక్ దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలి**

ముఖ్యంగా రెండు ఆలయాలకు వచ్చే భక్తులలో 80 శాతం మంది రైల్వే ట్రాక్‌లు దాటుకుని వస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమని ఎస్పీ హెచ్చరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ అధికారుల సమన్వయంతో తగినంత మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తామని, భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా తప్పిపోయిన పక్షంలో అనౌన్సింగ్ ద్వారా వారిని గుర్తించే ఏర్పాట్లు ఉన్నాయని పేర్కొన్నారు.నేరాలు జరగకుండా నిరోధించేందుకు మఫ్టీలో కూడా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని, మహిళా భక్తులు తమ ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భక్తులందరూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్‌డిఓ చంద్రశేఖర నాయుడు, డిఎస్‌పి మోయిన్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రమణయ్య, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కార్యవర్గ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.



## శభాష్ మారుతి..!

## దోర్నాల నుండి శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయం లేకుండా సమగ్ర చర్యలు

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు, హైవే పేట్రోలింగ్ వాహనాలు, టోయింగ్ వెహికల్స్ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

**భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ :**

ఘాట్ రోడ్డులో అనుభవం ఉన్న డ్రైవర్ల వాహనం నడపాలి. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించరాదు.

డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయబడింది. రద్దీ సమయాల్లో అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు. భారీ వాహనాల రాకపోకలను నియంత్రించి, వాటికి నిర్దిష్ట సమయాలు కేటాయించబడతాయి. ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు, సూచికలు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు విధుల్లో ఉంటాయి.

**ప్రయాణికులకు సూచనలు :**

ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలి. ఘాట్ రోడ్డులో అతి వేగం, ఓవర్‌టేకింగ్ పూర్తిగా నివారించాలి. అనవసరంగా రోడ్డు పక్కన వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదు. నైపుణ్యం కలిగిన డ్రైవర్లతోనే ప్రయాణం చేయాలి. వాహనాల బ్రేకులు, టైర్లు, ఇంజిన్ పరిస్థితి ముందుగా తనిఖీ చేసుకోవాలి. పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలను గౌరవించి సహకరించాలి. ప్రయాణికులు, భక్తులకు ట్రాఫిక్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని మహాశివరాత్రి వేడుకలను శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## తీరంలో... యోగాసనం పాకల బీచ్‌లో నిర్వహణ







కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాల కార్పొరేషన్ చైర్మన్ పి విజయ్ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ బి చిన ఓబులేసు పాల్గొన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులు, స్థానికులు యోగాసనాలు వేశారు. పతంజలి యోగ కేంద్రం శిక్షకులు బాలసుబ్రమణ్యం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం సాగింది. బీచ్ ఫెస్టివల్‌లో కూడా ఇదే ఉత్సాహంతో పాల్గొనాలని అతిధులు పిలుపునిచ్చారు. స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 12)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని అంగనవాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వైఎస్ సత్యవతి అన్నారు. సిఐటియు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం పొన్నలూరు బస్టాండ్ సెంటర్లో అంగనవాడీలు ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు మానవహారం చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల్లోని కార్మికులను స్కీం వర్కర్లుగా కాంట్రాక్ట్ ఉద్యోగాలుగా నియమించి వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. నాలుగు లేబర్ కోర్సులు రద్దుచేసి, 29 కార్మిక చట్టాలను పునరుద్ధించాలన్నారు అలాగే కార్మికులందరికీ కనీస వేతనం రూ 26 వేలు మంజూరు చేసి రెగ్యులర్ చేయాలన్నారు. దేశంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న విధానం పై అన్ని రంగాల్లో ఉన్న కార్మికులు ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి పోలమ్మ, మధురవాణి, పద్మ, రామలక్ష్మి, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

## బియ్యం నిల్వలను పరిశీలించిన ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 12)**

బాపట్ల జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సరఫరా చేస్తున్న బియ్యం నిల్వలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మీరెడ్డి తూకం వేసి పరిశీలించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. పరిశీలనలో పాఠశాలలో మెనూను సక్రమంగా పాటించడం జరగడం లేదు. మెనూలో పేర్కొన్న చిక్కుడుకాయల స్థానంలో గోరు చిక్కుడు వండినట్లు గుర్తించబడింది. అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్లను తనిఖీ చేసిన సందర్భంగా పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన రోజుల మెనూను తప్పనిసరిగా పాటిస్తూ, శుభ్రతను కాపాడుతూ, తాకకుండా (హైజీన్ పాటిస్తూ) పౌష్టికాహారం అందించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.





# మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఫిబ్రవరి 12)

మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా 65 శివాలయాలలో ఉత్సవాలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. దేవాలయాలలో పూజా కార్యక్రమాల కొరకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరితే సురక్షితమైన విధానంలో క్రమబద్ధంగా నియంత్రణ చేయాలన్నారు. ప్రతి ఆలయంలో క్యూ పద్ధతిని అమలు చేయాలన్నారు. అలాగే విగ్రహాల భద్రత, దొంగతనాలు, తొక్కిసలాటు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలు అధికంగా వచ్చే ఆలయాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఆదిపత్యం కొరకు గొడవలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఈనెల 14, 15, 16 తేదీల వరకు మద్యం దుకాణాలు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఆ మూడు రోజులు మద్యం దుకాణాలు తెరవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 5 వేల నుంచి ఒక లక్ష జనాభా హాజరయ్యే శివాలయాలు ఆరు ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించామన్నారు. అమర్తలూరు మండలంలో గోవాడ గ్రామం, రేపల్లె మండలం అడవిపల్లి గ్రామంలో బాల కోటేశ్వర స్వామి దేవాలయం, చిన్నగంజాం మండలం సోపిరాల గ్రామం, చిన్నగంజాం మండలం బాలకోటేశ్వర స్వామి దేవాలయం, చండూరు మండలం బాలకోటేశ్వర స్వామి దేవాలయం కొల్లూరు మండలం కోటిపల్లి శివాలయాలకు అత్యధిక సంఖ్యలో జనాభా వస్తారన్నారు. ప్రాచుర్యం పొందిన దేవాలయాలున్న ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడపాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు దేవాలయాలలో నిర్వహించే ఉత్సవాలపై అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి ఆలయం వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు 200 లీటర్ల సామర్థ్యం ఉండే రెండు డ్రమ్ములకు నీరు నింపి బకెట్లో అందుబాటులో ఉంచాలన్నారు. శివరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ చెప్పారు. ఆలయ ప్రాంగణంలో జాగ్రత్తలు, వెలుపల వైపు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. దేవాలయాల వద్ద శుక్రవారం నుంచి భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. 13వ తేదీ సాయంత్రంలోగా భక్తుల కొరకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బందోబస్తు అవసరమైన చోట అధికారులు ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. ప్రస్తుతం అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా తప్పనిసరిగా సమన్వయంతో పర్యవేక్షణ చేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డిఎల్డివోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు వెడల్పుకు నిధులు మంజూరు



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 12)

కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో పామూరు పట్టణంలో మయూరి లాడ్జి దగ్గర నుండి నెల్లూరు రోడ్డు హైవే సర్కిల్ వరకు సుమారు 7 సంవత్సరాల నుండి సింగిల్ రోడ్డుతో పట్టణ ప్రజలకు, ఇతర గ్రామస్తులకు, వాహనదారులకు ప్రమాదాల వలన, ట్రాఫిక్ వలన, ఇబ్బందులను తెలుసుకున్నారు. వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక శ్రద్ధతో రోడ్డును వెడల్పు చేయుటకు రూ.2 కోట్ల నిధులను మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, యన్డిఏ కూటమి నాయకులకు పట్టణ ప్రజలు, ఇతర గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# డిఎంఎఫ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 12)

డిఎంఎఫ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఇంజినీరింగ్ అధికారులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. డిఎంఎఫ్ నిధుల వినియోగంపై వివిధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు డిఎంఎఫ్ నిధులను వినియోగించాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రూ.54.80 కోట్లు డి ఎం ఎస్ నిధులు ఉండగా, 42 అభివృద్ధి పనులకు అధికారికంగా ఆమోదం లభించిందన్నారు. ఇప్పటివరకు రూ.6.62 కోట్లతో 11 పనులు పూర్తి చేశామన్నారు. మిగిలిన 31 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రూ.3.54 కోట్లతో ఐదు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చీరాల నియోజకవర్గంలో రూ.18.16 కోట్లతో ఏడు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పర్చూరు నియోజకవర్గంలో రూ.4.92 కోట్లతో ఐదు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రేపల్లె నియోజకవర్గంలో రూ.11.55 కోట్లతో 11 అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వేమూరు నియోజకవర్గంలో రూ.3.22 కోట్లతో ఒకటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తాగునీటి చెరువుల అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రేపల్లె నియోజకవర్గం నాలుగు మండలాలలోని చెరువులకు రూ.3.65 కోట్లు మంజూరయ్యాయని, ఆ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆ మండలాలలో రూ.4.15 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో రూ.25 లక్షలతో తాగునీటి పైప్ లైన్లు మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. వేమూరు బుత్తుమల్లి గ్రామం, భట్టిప్రోలు మండలం సూరేపల్లి, తాతావారిపాలెం, వరికుంటపాలెం, కన్నెగంటివారిపాలెంలో రూ.3.22 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. చిన్నగంజాం మండలం పెదగంజాంలో రూ.రెండు కోట్లతో రహదారులు, కొత్తగొల్లపాలెంలో రూ.1.15 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. వెదుళ్ళపల్లి-ఈపురుపాలెం రహదారిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.4.77 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. నిర్మాణానికి వేసే పునాదిపై భూమి పరీక్షలు జరుగుతుండగా, త్వరలోనే పనులు చేపట్టాలన్నారు. మిగిలిన పనులన్నీ త్వరగా టెండర్లు పూర్తిచేసి, పనుల ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో భూగర్భ గనులశాఖ అధికారి ఫణి కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ అనంతరాజు, ఏపిసిపిడిసిఎల్ ఎస్‌ఈ ఆంజనేయులు, పిఆర్ డిఈ రాజన్‌బాబు, ఆర్‌అండ్‌బి డిఈ నలిని, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు
## పొదిలి డిఎం శంకర్రావు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 12)

ఈ నెల 15వ తేదీ మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలం, రామతీర్థం, కోటప్పకొండ, త్రిపురాంతక క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పొదిలి ఆర్టీసి డిపో మేనేజర్ శంకర్రావు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలానికి 15 నుంచి 20, రామతీర్థానికి 18 సర్వీసులు, కోటప్పకొండ త్రిపురాంతకానికి, దర్శి, దొనకొండ మీదుగా మరికొన్ని ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు తెలిపారు. అదే విధంగా ఈ నెల 14, 15 తేదీలలో పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా రెండు బస్సులను రెండు రోజుల పాటు అర్ధరాత్రి వరకు నడుపుతామన్నారు. ఈ అవకాశాన్ని పొదిలి ప్రాంత ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా నిరసన






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

అఖిల భారత కార్మిక సంఘాల దేశ వ్యాప్త సమ్మె కు మద్దతుగా ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు మరియు ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు నేడు జరిగిన జాతీయ సార్వత్రిక సమ్మెకు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మద్దతు మేరకు, ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం మేరకు, గురువారం ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, కార్యదర్శి అర్‌సిహెచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రకాశం భవనం ఎదుట ఎన్జీవోల తో భోజన విరామ సమయం నిరసన ప్రదర్శన జరిగినది. ఈ సందర్భంగా జరిగిన కార్యమానికి ముఖ్య అతిథులు గా ఎపియన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్ హాజరయ్యి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల హక్కులు కాల రాస్తున్నాయి అని, ప్రధానంగా కార్మికుల హక్కుల ను అనగ దొక్కుతున్నాయి అని ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలల కాలం అవుతుంది కానీ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన పిఅర్‌సి, డిఎలు, జిఓ 57ను ఇంప్లిమెంట్ చేయడంలో మీనమేషాలు లెక్క పెడుతుందని, సచివాలయ ఉద్యోగుల పై వొత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా 33 సంవత్సరాల సర్వీసు ఉంటే పదవీ విరమణ చేస్తారు అనే ప్రచారం ఎక్కువగా జరుగుతుందని ప్రభుత్వం అటువంటి చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి అర్‌సిహెచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పిఅర్‌సిని వెంటనే నియమించాలని, డిఎలను మంజూరు చేయాలని, ముఖ్యంగా సరండర్ లీవ్‌లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేశ్ , కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, జిల్లా కోశాధికారి కె శివ కుమార్, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి మాధవి, జిల్లా చైర్ పర్సన్ కె కోటేశ్వరమ్మ, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి (జలవనరుల శాఖ)బి కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షులు స్టేట్ ఆడిట్ శాఖ) బి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు (వైద్య ఆరోగ్యశాఖ) పి రామాంజనేయులు, బి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు (పశు సంవర్ధక శాఖ) అర్ దీపక్ కుమార్, సంయుక్త కార్యదర్శి (వెల్ఫేర్ శాఖ) డి మధుసూదన్ రెడ్డి, ఖజానా శాఖ అధ్యక్ష కార్యదర్శులు పి వి కృష్ణ, పిఅంక బాబు, స్టేట్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుధాకర్ రావు, ఎడ్యుకేషన్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు పి శివ లీల, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘ నాయకులు కె లక్ష్మీ రాజ్యం, మతా శిశు సంక్షేమ శాఖ నాయకులు శివ ప్రసాద్, సహకార శాఖ నాయకులు సాయి, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బా రావు , సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకులు విష్ణు , ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నాయకులు రాంబాబు, దేవాదాయ శాఖ నాయకులు కట్టా సునీల్, ఒంగోలు పట్టణ సహాధ్యక్షులు పి. వీరయ్య, ఉపాధ్యక్షులు డి అంకబాబు, బి రామ కృష్ణ రెడ్డి, యస్ నారాయణమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ కరిముల్లా, సంయుక్త కార్యదర్శులు పి రవి కుమార్, యస్ కె. జిలానీ, పి వెంకటేశ్వర్లు, జి లక్ష్మణ్, అర్ వందనా సామ్యూల్, జిల్లా కార్యవర్గ సభ్యులు షాలోమ్ రాజ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తెల్ల మేకల శ్రీనివాసరావు, సుజాత, మహిళా విభాగం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 12)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వై శ్రీనివాసులు, సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ స్త్రీ రోగ నిపుణులు డా. శివలలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గర్భిణీలు రక్తహీనత లేకుండా పోషకాహారం తీసుకోవాలని, గర్భధారణ సమయంలో అవసరమైన రక్తపరీక్షలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు జరిగితే ఉచిత వైద్యం, ఉచిత రవాణా (108) సదుపాయం కల్పించబడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద మొదటి కాన్పుకు రూ.5,000 ఆర్థిక సహాయం, జనని సురక్ష యోజన కింద పట్టణ ప్రాంతంలో రూ.600, గ్రామీణ ప్రాంతంలో రూ.1,000 ప్రోత్సాహకం, ఆరోగ్య ఆసరా కింద రూ.5,000 అందజేయబడుతాయని వివరించారు. ల్యాబ్ టెక్నీషియన్ సుభాన్ ఆధ్వర్యంలో 36 మంది గర్భిణీలకు హిమోగ్లోబిన్, సికిల్ సెల్, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై స్క్రీనింగ్ చేపట్టారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు నేరమని, లింగ నిర్ధారణ చట్టవిరుద్ధమని, ఆడ మగ సమానమని అవగాహన కల్పించారు. ప్రతి నెల 9వ తేదీన జరిగే మాతృత్వ అభియాన్‌లో గర్భిణీలు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించండి జాయింట్ కలెక్టర్‌ను ఆహ్వానించిన డాక్టర్ ఏలూరి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 12)

ప్రధాని నరేంద్రమోదీ సేవాస్ఫూర్తితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఈ నెల 14 నుండి 16వ తేదీవరకు శివరాత్రి సందర్భంగా కాలినడకన శ్రీశైలం వెళ్లే శివభక్తులకు, ఫార్మా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభించాల్సిందిగా కోరుతూ మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి, ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్. ఏలూరి రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా ఆయనకు మెడికల్ కిట్‌ను కూడా అందించారు. అనంతరం మార్కాపురం డీఎస్పీ నాగరాజును కలిసి ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మార్కాపురంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, కందుల గౌతంనాగిరెడ్డి తదితర వైద్యులను కూడా కలిసి ఉచిత మెడికల్ క్యాంపునకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కాగా మహాశివరాత్రి సందర్భంగా నడకదారిలో శ్రీశైలం వెళ్లే భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దోర్నాలలోని నీలంపాటి అమ్మవారి గుడి ఎదురుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఏలూరి తెలిపారు. ప్రతియేటా తన మాతృమూర్తి పేరిట ఏర్పాటు చేసిన ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సేవాభావం కలిగిన, ఆసక్తి కలవారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఏలూరి తెలిపారు.

## డిపోను తనిఖీ చేసిన ఆర్ఎం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 12)

పొదిలి ఆర్టీసీ డిపోను గురువారం ఆర్టీసి ఆర్ఎం జి సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. బస్టాండ్‌లో భవిష్యత్తులో ఏర్పాటు చేయవలసిన అవసరాలు, మౌలిక వసతుల పై ప్రయాణికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. స్త్రీశక్తి పథకం విజయవంతం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ఎం సూచనల మేరకు మహాశివరాత్రి సందర్భంగా పొదిలి డిపో నుండి శ్రీశైలం, త్రిపురాంతకం, రామతీర్థం, కోటప్పకొండలకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశారని, అలాగే పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా 14, 15వ తేదీల్లో స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశారని ఆర్టీసీ కల్పిస్తున్న సౌకర్యాలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శంకర్రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత నాయకుడు పిచ్చయ్యకు అల్లూరి సీతారామరాజు జాతీయ నేషనల్ అవార్డు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఫిబ్రవరి 12) కడప జిల్లాలో అనేక దళిత ఉద్యమంలో పాల్గొని అందరి మన్ననలు పొందిన ముండ్లపాటి పిచ్చయ్యకు గురువారం సాయంత్ర విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో జాతీయ పురస్కారాన్ని రిపబ్లిక్ పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, ప్రముఖ సినీ హీరోయిన్ ఉప్పలపాటి సంధ్య, సినీ హీరో కొప్పిశెట్టి సంటి, జబర్దస్త్ కామెడీ పంచ్ ప్రసాద్ భార్య సునీత, మదర్ సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లాది ప్రసాద్‌రావు చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. అవార్డు పొందిన పిచ్చయ్య మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు పేరున అవార్డు ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. కడప జిల్లాలో దళిత ఉద్యమాల్లో, అంబేద్కర్, జగజీవన్‌రామ్, జ్యోతిరావుపూలే, అంటే మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు చేయుటలో కృషి చేయడం వల్ల, దళితుల పట్ల అంటరానితనం, అస్పృశత, దళితుల పట్ల జరిగే దాడులను ఖండిస్తూ వారికి అండగా ఉండటం వల్ల నా సేవలను గుర్తించి జాతీయస్థాయిలో అవార్డు వచ్చిందన్నారు. దళిత ప్రజా సమస్యల పట్ల ముమ్ముందు అందరినీ కలుపుకొని పోయి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో సురేంద్రబాబు, సినీ డైరెక్టర్ పొరకోటి బాలాజీ, మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుద్ధపాటి దాసు, సునీల్, నిర్మాతలు మూసా అలీ ఖాన్, ప్రొడ్యూసర్ జమాల్ బాషా, రాష్ట్రం నుండి పెద్దలు, రాజకీయ నాయకులు, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల పురోగతి పై మున్సిపల్ కమిషనర్ సమీక్ష



(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఫిబ్రవరి 12) మండల పరిధిలోని వల్లేలవారి పల్లి లేఅవుట్‌ను మున్సిపల్ కమిషనర్ సందర్శించి గృహ నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పలు ముఖ్య సూచనలు చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధులను నిర్ణీత గడువులోగా వినియోగించుకోవాలని, లేకపోతే ఆ నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందని కమిషనర్ హెచ్చరించారు. అందువల్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వదులుకోకుండా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని కోరారు. నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50,000, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75,000 అదనపు సహాయం అందజేయబడుతుందని వివరించారు. అర్హులైన వారు ఈ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలోని వీకర్ సెక్షన్ ప్రజలకు శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం రూ.23 కోట్లు మంజూరు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన విద్యుత్ సౌకర్యం కూడా కల్పించబడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తర్లుపాడులో అఖిల భారత సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో భారీ నిరసన





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఫిబ్రవరి 12) అఖిల భారత సమ్మెలో భాగంగా తర్లుపాడు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బాలనాగయ్య నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, వివోఏలు, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్మికులు ప్రభుత్వం ముందు పలుకీలక డిమాండ్లు నుఉంచారు,కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న కొత్త లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాన్ని రూ.26,000కు పెంచాలి. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశా వివోఏలకు పూర్తిస్థాయి ఉద్యోగ భద్రత కల్పించాలి. పదవీ విరమణ చేసిన తర్వాత కార్మికులకు సామాజిక భద్రతలో భాగంగా పెన్షన్ సౌకర్యం కల్పించాలి. గ్రామ వీధుల్లో నిరసన తెలిపిన అనంతరం, నాయకులు మరియు కార్మికులు కలిసి స్థానిక తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్‌ను కలిశారు. తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేస్తూ, ప్రభుత్వం స్పందించి తక్షణమే సమస్యలనుపరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘము నాయకులు యేర్వ పాపిరెడ్డి, సిఐటియూ సెక్రటరీ పార్వతమ్మ, మేకల హనుమాంజలి, అంగన్వాడీ కార్యకర్తలు నాశరమ్మ, పద్మావతి, లలిత, అచ్చమ్మ, శివ, వివోఏలు మల్లేశ్వరి, ఆశ వర్కర్స్ నాగలక్ష్మి, రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక అరాచక విధానాల్ని తిప్పికొడదాం

### సిపిఐ, ఏఐటియుసి నాయకులు జీపి రామారావు, షేక్ ఖాసింపీరా పిలుపు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 12)
జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కనిగిరిలో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గార్లపేట బస్టాండ్ దర్శి చెంచయ్య నుండి చెప్పుల బజార్ పామూరు బస్టాండ్, వైస్సార్ రోడ్ బ్యాంకు సెంటర్ మీదగా సుగుణవతమ్మ హాస్పిటల్ వరకు భారీ ఎత్తున కార్మికులు రైతులు నాయకులు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాసింపీరా అధ్యక్షుతన జరిగిన సభలో సిపిఐ మండల కార్యదర్శి జీపీ రామారావు డిహెచ్పియస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చి పర్మినెంట్ చేయాలని స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం నరేంద్ర మోడీ అధికారం 11 సంవత్సరాల కాలంలో కార్మికులు రైతులు దళితులపై దాడులు నిర్వహిస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని వారన్నారు. యూపీఏ ప్రభుత్వంలో వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు పోరాటంతో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పేరు మార్చి వి బిజెపి రాంజీ చట్టాన్ని తీసుకొని రావటం జరిగిందన్నారు. దీనివలన గ్రామీణ ఉపాధి కార్మికులకు పని కోల్పోయే అవకాశాలు ఉన్నాయని, ఈ చట్టాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు గుజ్జుల బాల్రెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన పంటలు గిట్టు బాటు ధర కల్పించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని సబ్సిడీకే విత్తనాలను మందులను ఇవ్వాలన్నారు. అదే విధంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. పొగాకు రైతులు ఇప్పటికే దొర గిట్టింపు లేక అవస్థలు పడుతున్నారని, మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, వి మీరావలి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు బషీర, రాజ్యం, ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు షేక్ నాసర్‌వలి, కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఖాదర్‌వలి, కిరణ్, మస్తాన్, రత్తయ్య, కోటయ్య, కిరణ్, పవన్, రవి, శేషయ్య, మధు, అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు దీపిక కుమారి, శైలజ, హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ చిన్నమ్మి, బుజ్జమ్మ, కనిగిరి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దెల మాల్యాద్రి, ఖాజా, ఖాదర్ పీరా, అలీ, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 12)
కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను సీఐటీయూ ఉలవపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. సార్వత్రిక సమ్మె సందర్భంగా ఉదయాన్నే ప్రభుత్వ బ్యాంకులను మూత వేయించడం, ప్రభుత్వ కార్యాలయాలు మూయించటం జరిగింది. అనంతరం ఉలవపాడు తహసిల్దార్ ఆఫీస్ వద్ద సమ్మె శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి సిఐటియు మండల సహాయ కార్యదర్శి వాకా. లతారెడ్డి అధ్యక్షత వహించింది. ఈ శిబిరంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు,కార్మికులు,రైతులు వ్యవసాయకూలీలు ఎవరూ సుభిక్షంగా లేరని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వమని అన్నారు. వారి మెప్పుకోసమే 4లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు.సంఘం పెట్టుకుని, సమ్మెచేసే హక్కులపై దాడి చేస్తుందని పేర్కొన్నారు. భూసేకరణ పేరుతో 3పంటలు పండే భూములను ఇండోసోల్ వంటి కార్పోరేట్లకు దోచిపెడుతుందన్నారు.ఉపాధి హామీపథకాన్ని నిర్వీర్యంచేసి కూలీల పొట్టకొట్టే చర్యలకు పూనుకుంటున్నారని విమర్శించారు. అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. సమ్మెకు మద్దతుగా సిపిఎం నాయకులు కుంచాల.అనిల్ కుమార్ మాట్లాడారు. కార్మికుల చేసే న్యాయమైన సమ్మెకు సిపిఎం తరపున తమ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం తహసిల్దార్ ఆఫీస్ నుంచి వినాయకుడి గుడి వరకు ర్యాలీ నిర్వహించి మనోహరం చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు, ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ నాయకులు ఎస్‌డి జహీర్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఉలవపాడు ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇందిరావతి, సిఐటియు మండల సహాయ కార్యదర్శి నాళం శ్రీదేవి, సిఐటియు మండల నాయకులు ఆదేల సత్యనారాయణ, జి ప్రసన్నకుమార్, పిటిపి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సవరం శ్రీనువాసులు, గంజి శ్రీనివాసులు, కోశాధికారి చిలకా శ్రీనువాసులు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మీ రాజు, శాంతి, మస్తానమ్మ, పంచాయతీ వర్కర్స్ నాయకురాలు కామాక్షమ్మ, వ్యవసాయకార్మిక సంఘం మండల నాయకులు జువ్విగుంట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు లేని యానాదులను గుర్తించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 12) జిల్లాలో ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఇంటి స్థలాలు లేని యానాది కుటుంబాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చెరుకుపల్లి మండలం ఆరుంబాక పంచాయతీ, కమినేనివారి పాలెం గిరిజన కాలని నందు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని గిరిజనులకు నిత్యావసర వస్తువులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఎన్ని యానాది కుటుంబాలు ఉన్నాయని, అందులో ఎంత మందికి ఆధార్,రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు ఉన్నాయా లేవాని పూర్తి సర్వే చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారిని ఆదేశించారు. మండలాల వారిగా యానాది కుటుంబాలు ఎంత మందికి ఆధార్ కార్డు లేదు,ఎంత మందికి రేషన్ కార్డు, ఎంత మందికి ఇంటి స్థలాలు ఉన్నాయా లేవని సర్వే చేయాలన్నారు. ముఖ్యంగా ఆధార్ కార్డు ఉంటేనే రేషన్ కార్డు వస్తుందని తెలిపారు. ఎంత మందికి ఆధార్ లేదన్న జాబితా తయ్యారు చేసి ఆధార్ క్యాంపు లు పెట్టి ఆధార్ కార్డులు తీయించుటకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారిణి ఆదేశించారు. బాపట్ల జిల్లా లోని నిరుపేదలైన యానాది కుటుంబాలకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆరుంబాక పంచాయతీ,కమినేనివారి పాలెం గిరిజన కాలనీలో 10 యానాది కుటుంబాలకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు, దుస్తులు, ఒక బస్తా బియ్యం, కూరగాయలు, కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ యన్ రామలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి అబ్బులు,తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు నారాయణ భట్టు, పంచాయతీ సెక్రటరీ, విఆర్ఓ, యానాది కుటుంబాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి నిర్మూలన చట్టం 976కు 50 ఏళ్ళు

### అవగాహనతోనే వెట్టి చాకిరి నిర్మూలన జడ్జి బి రూపశ్రీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 12)
వెట్టి చాకిరి నిర్మూలన చట్టం--1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి పౌరుడు ఈ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జడ్జి బి. రూపశ్రీ పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా గురువారం కనిగిరి కోర్టు ఆవరణలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, వెట్టి విమోచన కూటమి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి రూపశ్రీ మాట్లాడుతూ 1976లో కేంద్ర ప్రభుత్వం వెట్టి చాకిరి వంటి అమానవీయ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తుచేశారు. అప్పు పేరుతో బెదిరింపులతో బలవంతంగా పని చేయించడం చట్టవిరుద్ధమని అలాంటి చర్యలకు కఠిన శిక్షలు విధించే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. 50 సంవత్సరాలు పూర్తయిన ఈ సందర్భంలో సమాజం మరింత చైతన్యంతో ముందుకు రావాలని, ఎక్కడైనా వెట్టి చాకిరి కొనసాగుతున్నట్లు తెలిసినా వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులకు, న్యాయ సేవాధికార సంస్థలకు సమాచారం ఇవ్వాలని అలాగే న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు 112 కు కాల్ చేయవచ్చునని సూచించారు. బాధితులు భయపడకుండా ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వం మరియు న్యాయ వ్యవస్థ వారికి పూర్తి రక్షణ కల్పిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు,పారా లీగల్ వాలెంటీర్లు, వెట్టి విమోచన కూటమి ప్రతినిధులు, కోర్టు సిబ్బంది,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇరిగినేని తిరుపతి నాయుడుకు పలువురి నివాళి



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 12)
స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 9 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు, కనిగిరి ఏఎంసి ఛైర్మన్ యారవ శ్రీనివాస్, పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, ఇరిగినేని తిరుపత నాయుడు కుమారుడు రవిబాబు, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు షేక్ అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల, బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓగురు ఏడుకొండలు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాహుల్, ఇరిగినేని తిరుపతి నాయుడు అభిమానులు పాల్గొన్నారు.







# సమ్మె విజయవంతం




### జిల్లా వ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్న కార్మికులు, కర్షకులు, ప్రభుత్వ ఉద్యోగులు
### అన్ని చోట్ల భారీ ర్యాలీలు, సభలు
### నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలంటూ డిమాండ్









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో సమ్మె విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా కార్మికులు, కర్షకులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు భారీగా ర్యాలీలు నిర్వహించి, సభలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మె సక్సెస్ అయింది. కార్మికులు భారీ ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ నుండి కార్మికుల భారీ ర్యాలీ అద్దంకి బస్టాండ్ సెంటర్ బాపూజీ మార్కెట్, పాత కూరగాయల మార్కెట్, మస్తాన్ దర్గా సెంటర్, ట్రంకు రోడ్, మిరియాల పాలెం సెంటర్, చర్చి సెంటర్ మీదుగా, కలెక్టరేట్కు చేరుకుంది. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద సభ నిర్వహించారు. సభకు ఏ ఐ టి యు సి ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి మహేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు దశాబ్దాల కాలం పాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావటం దుర్మార్గమన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల అమలుతో కార్మికులు కట్టు బానిసలుగా మారతారు అన్నారు. కనీసం సంఘం ఏర్పాటు చేసుకుని హక్కును కూడా కోల్పోతారు అన్నారు. పని గంటలను కోల్పోతారు అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ కను సన్నలలో బిజెపి పాలకులు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలలో మార్పులు తేవటం దుర్మార్గమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు మాట్లాడుతూ బిజెపి పాలనలలో దేశంలో మొత్తం పౌర హక్కుల పైన తీవ్ర దాడి జరుగుతుందన్నారు. బి.ఎన్.ఎస్ చట్టంలోని 111వ సెక్షన్ ప్రకారం కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి తీవ్రమైన జైలు శిక్ష, పెనాల్టీలు విధించవచ్చు అన్నారు. వెంటనే కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రైతు హక్కులపై ప్రయోగించడానికి మూడు నల్ల వ్యవసాయ చట్టాలను కేంద్రం తీసుకువచ్చిందన్నారు. రైతు సంఘాల సుదీర్ఘ సమరశీల పోరాటాల ఫలితంగా వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కానీ తిరిగి నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్, నేషనల్ కో ఆపరేటివ్ పాలసీ లాంటి రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతన్ననికి గిట్టుబాటు ధరల చట్టబద్ధత హామీ కల్పించడానికి రైతాంగం చేస్తున్న డిమాండ్ల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మెలో బ్యాంకు ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, నాయకులు ఉప్పుటూరి ప్రకాష్ రావు, ఏపీ బేవరేజెస్ యూనియన్ నాయకులు లోకేష్, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు మారుతి, ముఠావర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కందుకూరి సుభాన్ నాయుడు, సిహెచ్ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు నాయకులు ఆర్ మోహన్, ఏఐఎఫ్టియు నాయకులు ఎం ఎస్ సాయి, ఏపీ రైతు కూలీ సంఘం నాయకులు ఎస్ లలిత కుమారి, తదితరులు కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

## నందిపల్లెలో లేగదూడల ప్రదర్శన





(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఫిబ్రవరి 12)

ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో గురువారం నందిపల్లె గ్రామంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కార్యనిర్వాహక అధికారి తిమ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ ప్రదర్శనకు 55 లేగదూడలను రైతులు తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి లేగదూడలే రేపటి పాడిపశువులు అని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన లింగనిర్ధారిత వీర్యం ద్వారా పెయ్యదూడలు పొంది అధిక ఆదాయం పొంవచ్చుని, ఇది ప్రతి పశువైద్యశాలలో అందుబాటులో ఉంటటుందని తెలియజేశారు. అయితే రైతులు లేగదూడలకు సరిపడు పాలు వదలాలని, సమయానికి నట్టల నివారణ మందులు తాపించాలని కోరారు. బద్వేలు ఏరియా సహాయ సంచాలకులు నాగభూషణం మాట్లాడుతూ పశువులలో దూడలలో సమీకృత దాణా యొక్క ఆవశ్యకత. పచ్చిమేత వల్ల ఉపయోగాలు తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో చిన్నకేశంపల్లి వైద్యాధికారి లక్ష్మీనరసయ్య, ఏహెచ్ఎలు సుబ్బరాజు, ఉమామహేశ్వరరావు, రామసుబ్బరావు ,గంగాదేవి, గోపాలమిత్రలు వేణుగోపాల్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసేంతవరకు పోరాడుతాం
### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డికేయం రఫీ




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 12)

లేబర్ కోడ్ రద్దు, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కై దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో భాగంగా ఎర్రగొండపాలెం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా కార్పొరేట్లకు బానిసలుగా తయారు చేసే 4 లేబర్ కోడ్స్ లను రద్దు చేసేంతవరకు కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం ముందు తర్వాత నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావడం కార్మిక వర్గాన్ని ఉరి తీయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క కార్మిక వర్గానికి వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కీం వర్కర్లు రోడ్లపై కొచ్చి ఆందోళన చేశారని ఇప్పటికైనా సరే కూటమి ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా అయినా కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రకటన చేయాలని అన్నారు. లేనిపక్షంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. అసంఘటిత కార్మికులైన బిల్డింగ్ ,ఆటో, ముఠా, కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఎన్నికల అప్పుడు సిపిఎస్ రద్దు చేస్తానని అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్ రద్దు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, పిఆర్సి కమిషన్ వేయకుండా ఉద్యోగుల కార్మికులను అవమాన పరుస్తున్నారని అన్నారు. ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కారం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందినయని అందుకు నిదర్శనం దేశవ్యాప్తంగా ఈరోజు జరిగిన జాతీయ సమ్మె అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎస్ కే అమీర్ భాష, టి సత్యనారాయణ, అంగన్వాడి యూనియన్ నాయకులు మల్లీశ్వరి, సుభాషిని , రామకుమారి, సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రవణమ్మ సివిల్స్ సప్లై ముఠా నాయకులు బాల కాశయ్య, రవి, నారాయణ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 12)

లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనం, ఉద్యోగ భద్రతకై ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చీమకుర్తి మండలంలో వివిధ రంగాల్లో జరిగింది. ఈ సందర్భంగా గ్రానైట్ కార్మికుల ఎన్నెస్పీ కాలువ కట్ట వద్ద రోడ్డు పైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. వివిధ రంగాల కార్మికులందరూ చీమకుర్తి ఆర్టిసి డిపో వద్దనుండి ఎస్బిఐ బ్యాంకు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసపాటి వెంకట్రావు, సిఐటియూ జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ ను అమల్లోకి తీసుకువచ్చింది. దశాబ్దాలుగా కార్మిక వర్గం ప్రాణ త్యాగాలతో సాధించుకున్న చట్టాలన్నీ రద్దు అయితే కట్టు బానిసలుగా మారుతారని మరొకవైపు రైతాంగం, వ్యవసాయకార్మికులు ప్రజల ప్రయోజనాలు ఫణంగా పెడుతూ 2025 విత్తన చట్టం, విద్యుత్తు సవరణ బిల్లు, వీబిజి రాంజీ చట్టాలను తీసుకువచ్చిందన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా కార్మిక వర్గం రైతాంగం సమ్మె జయప్రదం జరుగుతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులకు రోజు కూలి రూ.674లు అమలు చేయాలని, విబీజి రాంజీ పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టం 2025 రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ ఆపాలి, స్కీమ్ వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ముఠా, రవాణా రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ శీలం ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు బి ఓబులేషు, ఆంజనేయులు, నుగ్గు శ్రీను, టి శ్రీను, జి ప్రభుదాసు, ఈ నాగయ్య, పి పద్మ, పి ఏడుకొండలు, రైతు సంఘం నాయకులు బెజవాడ శ్రీను, కే శ్రీనివాసరెడ్డి, కే వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, టీ రామారావు, జిల్లా నాయకులు పి సురేష్, ప్రజా సంఘాల నాయకులు ఆర్ రాంబాబు, వివిధ రంగాల గ్రానైట్, మున్సిపల్, ముఠా, అంగన్వాడి, ఆశ, మెప్మా, కంకర, బిల్డింగు కార్మికులు పాల్గొన్నారు.




## వైవిబి రాజేంద్రప్రసాద్‌కు రాజ్యసభ సీటు కేటాయించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు, రాష్ట్ర సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ కు రాజ్యసభ సీటు కేటాయించాలని ప్రకాశం జిల్లా సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రాచారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌లను కోరారు. గురువారం ఒంగోలులో సర్పంచ్‌ల సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా స్థానిక సంస్థల బలోపేతం కోసం పంచాయతీ సర్పంచ్‌ల హక్కులు బాధ్యతలు కోసం నిర్విరామంగా కృషి చేసిన ఆయనకు, వచ్చే నెలలో ఖాళీ అవుతున్న రాజ్యసభ సీట్లలో స్థానిక సంస్థల ప్రతినిధిగా ఆయనకు కేటాయించాలని సర్పంచుల సంఘం తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా రాజేంద్రప్రసాద్ స్థానిక సంస్థల బలోపేతం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు జరిగిన సర్పంచుల సభలో కొనియాడిన విషయం ఆయన గుర్తు చేసారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమునకు, కేంద్రం నుండి రాష్ట్రానికి స్థానిక సంస్థలకు మరిన్నిగా నిధులు తెప్పించేందుకు స్థానిక సంస్థల కోటాలో ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రకటించాలని తద్వారా స్థానిక సంస్థల పురోగతికి, గ్రామ స్వరాజ్య సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని వీరభద్రచారి కోరారు. ఈ విషయంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కూడా రాజేంద్రప్రసాద్ అభ్యర్థిత్వానికి మద్దతు పలకాలని వీరభద్రాచారి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు చిలుకూరి తిరుపతి, యస్‌బి యాదవ్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో పూజలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

ఒంగోలులోని కేశవ స్వామి పేట నందు వెలసి ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా గురువారం లక్ష్మీ గణపతి హోమం, అభిషేకాలు, ప్రసాదాలు జరిగాయి. అలాగే రేపు ఉదయం 6 గంటల నుండి మహోన్నతం శివాభిషేకం గణపతి పూజ చండీ హోమం జరుగును అలాగే ఆదివారం అనగా 15వ తేదీ తెల్లవారుజామున 5 గంటల నుండి మహాశివరాత్రి పండుగ సందర్భంగా మహాగణపతి పూజ మరియు చండీయాగం శివాభిషేకం రుద్ర హోమం మరియు అభిషేకాలు అన్ని ఘనంగా జరుగుతాయని , ఈ కార్యక్రమానికి వేలాదిగా ఒంగోలు ప్రొఫెసర్ పాల్గొని శివుని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవలసిందిగా చైర్మన్ తూము సుబ్బారావు, ఈవో రావెళ్ల శివ శంకర్ కోరారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన గ్రానైట్ లారీ
# ఒంగోలు కర్నూలు రహదారిలో రోడ్డు ప్రమాదం

### పలువురికి గాయాలు
### క్వారీ నుండి ఫ్యాక్టరీకి బిల్లులు లేకుండా
### రాళ్లు తరలించే తరుణంలో చోటు చేసుకున్న ప్రమాదం



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 12)
చీమకుర్తి మండలం వేమా ఎల్లయ్య నగర్ సమీపంలోని కంకర మిల్లుల వద్ద మధ్యాహ్నం సమయంలో ఒక గ్రానైట్ క్వారీ నుండి కటింగ్ ఫ్యాక్టరీకి రాళ్లు తరలిస్తున్న గ్రానైట్ లారీ ఆర్టీసీ బస్సును వేగంగా ఢీకొనడంతో కనిగిరి నుండి విజయవాడ వెళ్తున్న లగ్జరీ





బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. వివరాల్లోకి వెళితే గ్రానైట్ క్వారీ నుండి ఫ్యాక్టరీలకు ఎటువంటి బిల్లులు లేకుండా గ్రానైట్ రాళ్లను రవాణా చేసే తరుణంలో మైనింగ్, సేల్ టాక్స్ అధికారుల నుండి తప్పించుకోవడానికి కనిగిరి నుండి వస్తున్న లగ్జరీ బస్సును అతివేగంగా వెళుతున్న గ్రానైట్ లారీ ఢీకొంది. లారీ తీసుకొని వస్తున్న గ్రానైట్ రాళ్లు రోడ్డుపై అడ్డంగా పడిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది జరిగింది. సుమారు నాలుగు గంటలు రెండు వైపులా సుమారు కిలోమీటర్



మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులోని 14 మందికి పైగా ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రానైట్ లారీ డ్రైవర్ కు గాయాలయ్యాయి.
బస్సు డ్రైవరు క్యాబిన్లో చిక్కుకోవడంతో స్పందించిన స్థానికులు కట్టర్‌తో కట్ చేసి బస్సు డ్రైవర్‌ను అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న చీమకుర్తి పోలీసులు అక్కడి నుంచి రాళ్లను తీసేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## ఉల్లాస్-అక్షరాంధ్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన జేసీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 12)
సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉల్లాస్ – అక్షరాంధ్ర పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మెప్మా, డ్వామా సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వయోజన విద్య అధికారులకు సూచించారు. మార్కాపురం జిల్లాలో 66,972 మంది నిరక్ష్య రాస్యులను గుర్తించినట్లు మార్కాపురం జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి వి. ప్రభాకర్, సూపర్వైజర్ చెన్నయ్య లు జెసికి వివరించారు. వీరికి పదిమందికి ఒకరు చొప్పున వాలంటీర్లను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఫుడ్ కమిషన్ మెంబర్ పర్యటన



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 12)
బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ మెంబర్ కె లక్ష్మారెడ్డి గురువారం చిన్నగంజాం మండలం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా అధికారులు మరియు మండల



అధికారులతో సమావేశం నిర్వహించారు.సమావేశనంతరం చిన్నగంజాం జడ్పీ హైస్కూలు నందు మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించి భోజనం పథకం ఏజెన్సీ వారికి కొన్ని సూచనలు చేసారు. అనంతరం రాజు బంగారు పాలెం జడ్పీ హైస్కూల్ లోని మధ్యాహ్న భోజన పథకం నిర్వహించిన తనిఖీలో పరిశీలించి రికార్డులు నిర్వహణ సరిగా లేదని వ్యత్యాసములు ఉన్నాయని గుర్చించారు. 60 గుడ్లు అధికంగా ఉన్నట్లు గుర్తించి ప్రధానోపాధ్యాయులు ఆర్‌విఎస్ పోతురాజు, మధ్యాహ్నం భోజన పథకం నిర్వాహలని మందలించి షోకాజు నోటీసు ఇవ్వవలసినదిగా జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు, ఎంపిడిఓ కె ధనలక్ష్మి, జిల్లా, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు రెండో దశ ధర్నాను జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 12)
రాష్ట్రోపాధ్యాయ సంఘం శాఖ పిలుపు మేరకు రెండవ దశలో భాగంగా గురువారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయం జయప్రదం చేయవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ పిలుపునిచ్చారు. మేనిఫెస్టో ఇచ్చిన హామీలను ప్రభుత్వము స్పందించి వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. 30 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి కమిషనర్ నియమించాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, సరెండర్ లీవ్ బకాయిలను మంజూరు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకొని రావాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు డి రామదాసు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం పూర్ణయ్య, జిల్లా కార్యదర్శి ఆర్ మాలకొండ, నాయక్ మండల ప్రధాన కార్యదర్శి డి తిరుపతి నాయక్, తావూరియా నాయక్, లక్ష్మీనారాయణ, మురళి గోపాల్, జి వెంకటేశ్వర్లు, పార్థసారథి, శ్రీనివాస్‌రెడ్డి, జీవీ నరసయ్య, రవీంద్ర, ఆంజనేయులు, రాములు నాయక్, చెన్నకేశవులు, ఎస్‌కే కలాం, సతీష్, ఇతర ఉపాధ్యాయులు, ఎస్టియు బాధ్యులు పాల్గొన్నారు.


# స్వచ్ఛ సర్వేక్షణ సర్వేకు ఒకరోజు సామర్థ్య వికాస, శిక్షణ కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)
ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ సర్వేకు సంబంధించిన ఒకరోజు సామర్థ్య వికాస, శిక్షణ కార్యక్రమం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ విడుదల చేసిన మార్గదర్శకాలు మరియు సూచనల మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వ్యవహరించి శిక్షణ అందించింది. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా జయ మాధురిమ యెండ్లూరి పాల్గొని, స్వచ్ఛ సర్వేక్షణ లక్ష్యాలు, అమలు విధానం, ఫీల్డ్ స్థాయి డేటా సేకరణ, పౌర భాగస్వామ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, శుభ్రత ప్రమాణాలు, సర్వేలో అనుసరించాల్సిన విధానాలపై సమగ్రంగా వివరణ ఇచ్చారు.శిక్షణలో భాగంగా ప్రాక్టికల్ అంశాలు, ఫీల్డ్ అమలు చర్యలు, నివేదికల సమర్పణ విధానం గురించి వివరించారు. ఒంగోలు కమిషనర్ డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణ సర్వేను విజయవంతం చేయడానికి ప్రతి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, పట్టణాన్ని శుభ్రంగా మరియు ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉండాలని వారు సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే లో ఈ సంవత్సరం మన ఒంగోలు నగరం మంచి ర్యాంక్ సాధించటానికి ప్రతి ఒక్కరూ కూడా పనిచేద్దాము అని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా సిబ్బందిలో అవగాహన పెరిగి, స్వచ్ఛ సర్వేక్షణలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. తరువాత డాక్టర్ ఎం వైష్ణవి, ఎస్ఎస్ఎన్ పిచ్చయ్య మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం, వ్యర్థాల వేరు చేయడం మరియు ఆరోగ్య పరిరక్షణ అంశాలలో సిబ్బంది చురుకుగా పనిచేయాలని సూచించారు. శిక్షణలో పొందిన మార్గదర్శకాలను ఫీల్డ్ స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వరరావు, చేమకుర్తి కమీషనర్ రామకృష్ణ, వైష్ణవి, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సచివాలయ సిబ్బంది,



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 12)
పేదల ఆపదలో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నిజమైన వరంగా మారిందని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయ సిబ్బంది చిన్నగంజాం మండల చింతగుపల మరియు చిన్నగంజాం గ్రామ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. గురువారం మార్టూరు ఏలూరి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిన్నగంజాం మండలం చింతగుపల, చిన్నగంజాం గ్రామ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. గురువారం మార్టూరు ఏలూరి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చిన్నగంజాం మండలం చింతగుపల,చిన్నగంజాం గ్రామనికి చెందిన షేక్ అమీరున్, దారా పరిమళలకు అత్యవసర చికిత్స కొరకు ఎల్‌ఓసి ద్వారా రూ.4,18,924ల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పర్చూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజి వెంకట్రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి కృషితో నియోజకవర్గంలో అవసరమైన ప్రతి పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# జిందాల్ సంస్థకు భూములు కేటాయించడానికి సర్వే చేపట్టాలి
## జిల్లా కలెక్టర్ పి రాజబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)
జిల్లాలో ఐరన్ ఓర్ తవ్వకాలకు జిందాల్ సంస్థకు భూములు కేటాయించడానికి సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజబాబు అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన చాంబర్‌లో జిందాల్ సంస్థకు ఐరన్ ఓర్ తవ్వకాలకు భూము ల కేటాయింపుపై జిల్లా కలెక్టర్ జిందాల్ సంస్థ ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాలలో జిందాల్ సంస్థ ఐరన్ ఒర్ త్రవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఐరన్ ఓర్ త్రవ్వకాలకు వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాలలో 5000 ఎకరాల భూములు కావాల్సి ఉందని ఆయన చెప్పారు. అద్దంకివారిపాలెం, లక్ష్మక్కపల్లి గ్రామాలలో 1340 హెక్టార్లలో అటవీ భూములు ఉన్నాయని వాటిని మార్పిడి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఐరన్ ఓర్ బ్లాక్స్ వద్ద మొక్కలు నాటడానికి మరో 1500 ఎకరాలు భూములు అవసరం అని చెప్పారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా అటవీశాఖ అధికారి వినోద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ విజయమోహన్, జిందాల్ సంస్థ ప్రతి నిధులు కిరణ్, లింగసముద్రం తాసిల్దార్ హుస్సేన్, వలేటివారిపాలెం తహసీల్దార్ హనుమాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సమ్మె సంపూర్ణం
# పలు ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు మూత




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 12)

### పెద్ద ఎత్తున పాల్గొన్న కార్మికులు
### పుర వీధుల్లో సాగిన భారీ ప్రదర్శన
### రెపరెపలాడిన ఎర్ర జెండాలు

అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులకు తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విజీ రామ్ జి పథకానికి తిరిగి మహాత్మా గాంధీ ఉపాధి పథకంగా మార్చాలని కోరుతూ ఏఐటియుసి, సిఐటీయూ తదితర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మార్కాపురం జిల్లాలో సార్వత్రిక సమ్మె సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. దీంతో పట్టణమంతా ఎర్ర జెండాలతో రెపరెపలాడింది. పూల సుబ్బయ్య శాంతి భవన్ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన కోర్ట్ సెంటర్, కంభం బస్టాండ్, పాత బస్టాండ్, నాయుడు బజార్, అమ్మవారి ఆలయం బజార్ మీదుగా తిరిగి కంభం బస్టాండ్ కు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున మానవ హారంగా ఏర్పడి ఆందోళన నిర్వహించారు. దీంతో మూడు వైపుల ట్రాఫిక్ స్తంభించి పోయింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి నాయకులు అందే నాసరయ్య, సిఐటియు నాయకులు డి. సోమయ్యలు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరంతరం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా అనేక పోరాటాల ఫలితంగా కార్మిక కార్మిక వర్గం ఎంతో కష్టపడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా విభజించడం దుర్మార్గమైన చర్యని వారు విమర్శించారు. ఈ లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే కార్మిక వర్గమంతా యాజమాన్యానికి బానిసలుగా మారాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక దశాబ్దాలుగా కొనసాగుతున్న కార్మిక చట్టాలను రద్దు చేసే అధికారం నరేంద్ర మోడీకి ఎవరు ఇచ్చారని వారు ప్రశ్నించారు. కార్మిక హక్కులను కాలరాసే ఈ లేబర్ నూతన కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిచో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వలన గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు ఎంతో ఉపాధి పొందుతున్నారని, అటువంటి పథకానికి తూట్లు పొడిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులను సమకూర్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం దారుణమని విమర్శించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును వీజీ రామ్ జి పథకంగా మార్చడం హేయమైన చర్యని విమర్శించారు. గతంలో ఉన్న విధంగానే ఎన్ ఆర్ జి ఎస్ పథకంగా పేరు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. తమ దేశంతో వ్యాపార ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా భారత్ పై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకొస్తుందని విమర్శించారు. అమెరికా ఆంక్షలుకు మోడీ లొంగిపోతున్నారని విమర్శించారు. అమెరికా ఒప్పందం ప్రకారం భారత్ సంతకం పెడితే మనదేశంలోని 140 కోట్ల మంది ప్రజలు అమెరికా దేశానికి వినియోగదారులుగా మారే ప్రమాదం ఉందని ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు అందే నరసయ్య డి సోమయ్యలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె కాసిం, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ సెక్రెటరీ డి. కేశవరావు, సిపిఐ నాయకులు గుండాల కాశయ్య ,చిత్తారి పెద్దన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి .హరిబాబు, సిపిఎం పార్టీ నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ వీరారెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎమ్.కృష్ణారావు, సలీం, అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్, పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 12)

నూతన కలెక్టరేట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు అధికారులు ఆదేశించారు. గురువారం రాత్రి ఆయన కలెక్టరేట్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఒంగోలు నుంచి లారీలు వచ్చిన రికార్డ్స్ తో పాటు, గదుల్లో వీటిని భద్రపరిచే నూతన ర్యాకులను పరిశీలించారు. అదేవిధంగా కలెక్టరేట్లో సెంట్రల్ లైటింగ్ లు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. తన చాంబర్లో జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించి సిబ్బందికి సూచనల చేశారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, తహసిల్దార్ చిరంజీవి, జిల్లాలోని వివిధ మండలాల రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## 22న లక్షలాది బీసీలతో బీసీ మహాగర్జన భారీ బహిరంగ సభ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 12)

ఈ నెల 22వ తేదీ గుంటూరు దగ్గర నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో లక్షలాది బీసీలతో బీసీ మహాగర్జన భారీ బహిరంగ సభ జరుగుతుందని లక్షలాదిగా ప్రజలు పాల్గొని బీసీల సత్తా చాటాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు తెలిపారు. 79 సంవత్సరాలుగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్న బీసీలను చైతన్య పరుస్తూ బీసీలకు చట్ట సభలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కొనసాగించాలన్నారు. బీసీ రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని, మరెన్నో బీసీ సమస్యల పై సుదీర్ఘ పోరాటానికి మొదటి అడుగుగా ఈ బహిరంగ సభ జరుగుతుందన్నారు. బీసీల ఆత్మగౌరవం కొరకు బీసీ ఉద్యమ మహానుభావుల ప్రాంగణంలో లక్షలాది మంది బీసీలతో మహా బహిరంగ సభ ద్వారా బీసీల ఐక్యమత్యం చాటాలన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బీసీలు అందరూ కదంతొక్కాలని పిలుపునిచ్చారు. రానున్న 2029 ఎన్నికలలో బీసీలు స్వతంత్రంగా రామచంద్ర యాదవ్ నాయకత్వంలో రాజ్యాధికారంలోకి రావడానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు.


## పిఆర్సి కమిషన్ను వెంటనే వేయాలంటూ పోస్ట్ కార్డ్ ఉద్యమం

### యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 12)

యుటిఎఫ్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ద్వారా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఉద్యోగుల ఆర్థికపరమైన సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయని, బకాయిలు ఇప్పటికీ 25 వేల కోట్లకు పైగా పేరుకపోయాయని, 2023 జూలై ఒకటి నుంచి అమలు జరగాల్సిన పిఆర్సి ఇంతవరకు చైర్మన్ ను నియమించలేదని, అయ్యార్ 29% ప్రకటించాలని, నాలుగు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, ఏపీజియల్ఐ, గ్రాట్యుటీ బకాయిలు, చివరకు మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించలేకపోతున్నారని. జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హై మాట్లాడుతూ మేమో నెంబర్ 57 ను ఇంప్లిమెంట్ చేయాలని 2003 డిఎస్సి వారికి పాత పెన్షన్ పునరుద్ధరించాలని సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ అందరికీ పునరుద్ధరించాలని,తక్షణమే కారుణ్య నియమాకాలు చేపట్టాలని అన్నారు ఈ ఆర్థికపరమైన ఉద్యోగ సమస్యలను బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించి ఉద్యోగులకు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు వై వెంకట్రావ్, కోశాధికారి చిన్నస్వామి, జిల్లా కార్యదర్శులు సిహెచ్ ప్రభాకరరెడ్డి, ఎం బాలరాజు, తాత వెంకటేశ్వర్లు, ఆలూరి మాలకొండయ్య, బొజ్జ ఆంజనేయులు, దేవరపల్లి జ్యోత్స్న, పి జయరాజు, ఆర్ నాయకులు, శేషగిరి, శుద్ధపల్లి ప్రసాద్ రిటైర్డ్ ఆల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు జీవీ శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.




## పొదిలి ఎస్ఐ గా ఎస్ రాజేష్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 12)

పొదిలి ఎస్ఐగా సూరెడ్డి రాజేష్ గురువారం సాయంత్రం 5 గంటల తర్వాత బాధ్యతలు స్వీకరించారు. రామాయపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన పొదిలికి బదిలీ అయ్యారు. గత నెల రోజులకు పైగా పొదిలి ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉంది. మొన్నటి వరకు ఇక్కడ పని చేసిన వి వేమన ప్రస్తుతం మార్కాపురం రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారిస్తానని, త్వరలో జరిగే రథోత్సవం, శివరాత్రి వేడుకలను ప్రజలందరి సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, పోలీసు సిబ్బంది, పలువురు రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఏపీపీఎస్సీ జవాబు పత్రాల రవాణా

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( ఏపీపీఎస్సీ ) ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, దేవాదాయ శాఖలోని ఈ.వో ( గ్రేడ్ - 3) పోస్టుల భర్తీ కోసం ఈనెల 9,10, 11 తేదీలలో జిల్లాలో నిర్వహించిన పరీక్షల జవాబు పత్రాలను అధికారులు గురువారం విజయవాడకు తరలించారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో పోలీసు బందోబస్తు నడుమ ప్రకాశం భవనం నుంచి ఈ బస్సు బయలుదేరింది. డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొని ఈ జవాబుపత్రాల రవాణా ప్రక్రియను పరిశీలించారు.




## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలను సందర్శించిన రిజిస్ట్రార్ రమణ







(షణ్ముఖ వెలుగు, సియస్‌పురం, ఫిబ్రవరి 12)

మండల కేంద్రంలోని సిఎస్‌పురంలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలను గురువారం గుంటూరులోని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ యం వి రమణ, డాక్టర్ జాన్సన్, డాక్టర్ ఎవి రమణ, డాక్టర్ ముని రత్నం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలోని లాబ్స్, అధునాతన క్లాస్ రూమ్స్, క్రీడాప్రాంగణం, లైబ్రరీ, హాస్టల్స్‌లను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల చాలా అద్భుతంగా ఉందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ, డాక్టర్ జాన్సన్, ఎన్ వి రమణ డాక్టర్ మునిరత్నం లను సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కదిరి పార్ధసారధి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి ఆకస్మిక తనిఖీ





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 12)

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి గురువారం చీమకుర్తిలో పర్యటించారు. చీమకుర్తి లోని ఎంఎల్ఎస్ పాయింటులోని సరుకులను పరిశీలించి వాటి నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇక్కడి నుంచి ఐదు మండలాల పరిధిలోని 170 రేషన్ దుకాణాలకు సరుకులు సరఫరా అవుతాయని అధికారులు ఆమెకు వివరించారు. రికార్డుల నిర్వహణ నిబంధనల మేరకు ఉండాలని, ఈ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వారితో పాటు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వరలక్ష్మి, స్థానిక అధికారులు ఉన్నారు.

## కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 12)

పొన్నలూరు ఫిబ్రవరి 12 : స్థానిక ప్రాథమిక వైద్యశాలలో గురువారం డిపి ఎంఓ ధామ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం వంటివి కుష్టు వ్యాధి లక్షణాలని తెలిపారు. అనంతరం మానవత సేవ సంస్థ వారు, డిపిఎమ్ఓ వెంకటేశ్వర్లు, ప్రగతి కుష్టు రోగులకు, దుస్తులు, నిత్య అవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మల్లికార్జున రావు, రజిత మానస, వెంకటేశ్వర నాయక్, చిన్న అల్లూరయ్య, గౌస్ బాషా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.